SK1 one NEWS HD
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 843 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 03-07-2026

## తమిళ రాజకీయాల్లో కీలక మలుపు..
## డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ

తమిళనాడులో ప్రభుత్వాన్ని పటిష్టం చేసుకుంటున్న విజయ్
డీఎంకే మాజీ మిత్రపక్షాలతో టీవీకే కీలక సమావేశం
కొత్త లౌకిక కూటమి ఏర్పాటు, ఉపఎన్నికలే లక్ష్యంగా భేటీ
ఏఐఏడీఎంకే నుంచి కొనసాగుతున్న ఎమ్మెల్యేల వలసలు



తమిళనాడు: తమిళనాడు రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ తన ప్రభుత్వాన్ని పటిష్టం చేసుకునే దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా, గతంలో డీఎంకే కూటమిలో కొనసాగిన భాగస్వామ్య పక్షాలను తనవైపు తిప్పుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్ మిగతా 2 లో



## శివరాజ్ సింగ్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా... ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వీబీ జీ రామ్ జీ' పథకం ప్రారంభం

ఏపీలోని రైల్వే కోడూరు నుంచి
'వీబీ జీ రామ్ జీ' జాతీయ పథకం ప్రారంభం
కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా ఆవిష్కరణ
చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచిన ఏపీ

ఆంధ్రప్రదేశ్ మరో చారిత్రక ఘట్టానికి వేదికైంది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఏపీ నుంచే ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.

## పవన్ సారథ్యంలో గ్రామాల
# రూపురేఖలు మారుస్తాం

- ఏపీలోని రైల్వే కోడూరు నుంచి దేశవ్యాప్తంగా వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రూ.11,000 కోట్లతో గ్రామీణ అభివృద్ధి
- రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థలను రెండేళ్లలోనే గాడిన పెట్టాం: సీఎం చంద్రబాబు
- పోలవరం, అమరావతి నిర్మాణాలు ఆగవు.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య
- రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో సుమారు రూ.11,000 కోట్లకు పైగా నిధులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 125 రోజుల పనిదినాలు కల్పించి, రహదారులు, డ్రైనేజీలు, కాలువలు వంటి శాశ్వత ఆస్తుల కల్పనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) మిగతా 2 లో



## ఏఐతో ట్రాఫిక్ నిర్వహణ

- దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్, దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే అనలాగ్ ఏఐ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి.
- పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకున్నాయి. మిగతా 2 లో

## ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టిసారించాలి



హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ శాఖలు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఆదాయ సమీకరణపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. "హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి. ఆదాయ సమీకరణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలో అప్ చేయాలి. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అను సంధానం చేసుకోవాలి. పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి. భూసేకరణను మొదటి ప్రాధా న్యతగా తీసుకోవాలి. ఊహాజనిత బడ్జెట్ కాకుండా వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.

## ఒక అమాయకుడి కుటుంబాన్ని
# ఛిన్నాభిన్నం చేశారు

### పోలీస్ స్టేషన్‌కు పిలిచారు? ఎందుకు హింసించారు?


ఒక అమాయకుడ్ని అకారణంగా పోలీసులు హింసించారని, అది తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడితే కనీసం పట్టించుకునే స్థితిలో చంద్రబాబు లేరని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



ఒక అమాయకుడ్ని అకారణంగా పోలీసులు హింసించారని, అది తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడితే కనీసం పట్టించుకునే స్థితిలో చంద్రబాబు లేరని వైఎస్సార్‌సీపీ అధినేత, మిగతా 2 లో

## మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ

- 10.68 లక్షల మందికి లబ్ధి..
- రూ.1,590.02 కోట్లు జమ



- డీబీటీ ద్వారా ఖాతాల్లోకి నిధులు
- ఇప్పటివరకు రూ.4,072.04 కోట్లు విడుదల

2లో

## శెహభాష్.. లోకేశ్: విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు

- ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు
- రాష్ట్రంలో విద్యా సంస్కరణలు కొనసాగించాలని సూచన



2లో

## 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'.



మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు.

2లో

# 'మంత్రులు గన్‌పార్క్‌కు కాదు.. జూపార్క్‌కి వెళ్లాలి'

### సవాల్ చేసి వెనక్కి తగ్గారు.. చర్చకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టండి: కేటీఆర్

చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ నేతలే వెనక్కి తగ్గారని కేటీఆర్ విమర్శ

హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

అప్పులు, గురుకులాల అంశంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్

తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి జూపల్లి



మంత్రులు తొడ కొట్టడం ఎందుకు? తోక ముడవటం ఎందుకు?. చేత కానప్పుడు.. మంత్రులు ఎందుకు సవాళ్లు విసిరారు అంటూ మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి తప్పుల మీద.. మా మీద వేస్తున్న అప్పులు నిందల గురించి సవాల్ చేశాను. టైము, డేటు, ప్లేస్ రేవంత్‌నే చెప్పమన్నా.. మధ్యలో జూపల్లి దూరారు" అంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. "జూపల్లి ఈరోజు ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్‌కు వస్తున్న అని తొడగొట్టారు.. జూపల్లికి స్వాగతం చెబుదామని శాలువా, దండలు రెడీ చేసుకుంటే తోక ముడిచి పారిపోయి గాంధీభవన్‌లో దాక్కున్నాడు. మంత్రులు రావాల్సింది గన్ పార్క్‌కు కాదు.. జూ పార్క్‌కి.. విచిత్రమైన వ్యక్తుల్ని జూ పార్క్‌లో పెట్టాలి. గన్ పార్క్‌కి బయలుదేరితే మా వాళ్లని అరెస్ట్ చేశారు.. పోలీసులను అడ్డం పెట్టుకొని శిఖండి రాజకీయాలు చేస్తున్నారు." అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూసుకుంటూ మిగతా 2 లో




2లో

- కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ.. ఈసీకి 700 ఫిర్యాదులు
- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం
- కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు
- ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే మిగతా 2 లో



2లో

## చర్చలకు పిలిచి తోక ముడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై చర్చకు రమ్మని పిలిచిన ప్రభుత్వం, మంత్రులు తోక ముడిచి పారిపోయారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.

గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వివరించారు.

హైదరాబాద్ : బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై చర్చకు రమ్మని పిలిచిన ప్రభుత్వం, మంత్రులు తోక ముడిచి పారిపోయారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , తాను, నాయకులు, చర్చలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే పోలీసులతో అడ్డుకున్నారని దుయ్యబట్టారు. చర్చల నుంచి తప్పించుకోవడంలో ఆంతర్యమేముందని ప్రశ్నించారు. మిగతా 2 లో

# పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్తాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. "సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు" అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాదించారు. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

# శివరాజ్ సింగ్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా... ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వీబీ జీ రామ్ జీ' పథకం ప్రారంభం

తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ బృహత్తర పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనులకు నేతలు శ్రీకారం చుట్టారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలి పనులుగా ప్రారంభించారు. అనంతరం స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం కలిసి జాబ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ కలిసి పథకం ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పథకానికి సంబంధించిన సమాచార బుక్‌లెట్‌ను, ఇతర ప్రచురణలను విడుదల చేయగా, నేతలంతా కలిసి పథకం అధికారిక పోర్టల్‌ను ప్రారంభించారు.విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వేదిక పంచుకోవడం గొప్ప భాగ్యమని లోకేశ్ అన్నారు. ఆమె జీవితం తరగతి గదుల్లో నేర్చుకోలేని ఒక గొప్ప పాఠమని అభివర్ణించారు. "ఒక చిన్న గిరిజన గ్రామంలో పుట్టి, ఎన్నో వ్యక్తిగత విషాదాలను ఎదుర్కొని, విశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగారు. ఉపాధ్యాయురాలిగా, శాసనసభ్యురాలిగా, గవర్నర్‌గా పనిచేసి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక సత్యాన్ని బోధిస్తుంది. మన నేపథ్యం మన గమ్యాన్ని నిర్ధారించదు, మన ధైర్యమే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆమె జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది" అని లోకేశ్ వివరించారు.ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. "ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే అయినా, మొదటిది ఎప్పటికీ చారిత్రాత్మకం. చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే ఏళ్లలో వేలమంది ఇక్కడి నుంచి పట్టాలు అందుకుంటారు. కానీ, మొదటి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ వారసత్వం మీకే చెందుతుంది" అంటూ పట్టభద్రులకు, స్వర్ణ పతక విజేతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మారుతున్న ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, అవకాశాలను సృష్టించే వారిగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "కేవలం ఉద్యోగార్థులుగా ఉండకండి, ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను, ఆవిష్కరణలను, పరిష్కారాలను నిర్మించండి.

### శెహభాష్.. లోకేశ్:విద్యా శాఖ మంత్రిగా

# లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని, వాటిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమం ముగిశాక, రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు మంత్రి లోకేశ్ హెలికాప్టర్ వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను తన వద్దకు పిలిచిన రాష్ట్రపతి, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కేంద్రంగా సాగుతున్న ఈ సంస్కరణలు వారికి బంగారు భవిష్యత్తును అందిస్తాయని అన్నారు. అంతకుముందు స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగం యువతలో స్ఫూర్తి నింపేలా సాగిందని రాష్ట్రపతి కొనియాడారు. పట్టభద్రులకు మంచి సందేశం ఇచ్చారని అభినందించారు. ఏపీ విద్యా విధానాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు లోకేశ్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే.

# ఏఐతో ట్రాఫిక్ నిర్వహణ

దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్, దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే అనలాగ్ ఏఐ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకున్నాయి. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అనలాగ్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మేఘా ఇంజనీరింగ్ ఎండీ పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ సిగ్నళ్లను ఏఐ సాంకేతికతతో అనుసంధానించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ట్రాఫిక్ రద్దీకి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సిగ్నళ్లు పనిచేసే విధానాన్ని తీసుకురావాలని కోరారు. భవిష్యత్తు తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు,ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి అనలాగ్ ఏఐ, మేఘా ఇంజనీరింగ్ భాగస్వామ్యంలో చేస్తున్న ప్రయత్నాలను ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, కిప్‌మాన్ సీఎంకు వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా నియంత్రణకు చర్యలు తీసుకోవడం, నీటి లీకేజీని గుర్తించి పైపులైన్ల మరమ్మతుల నిర్వహణకు ముందస్తు సూచనలు చేయడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వాడకం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వడం వంటి కాగ్నిటివ్ సిటీ సదుపాయాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను అనలాగ్ ఐఏ సీఈఓ కిప్‌మాన్ రేవంత్‌రెడ్డికి వివరించారు. నగర సమస్యల సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. నగరంలో అడ్వాన్స్‌డ్ ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫార్మ్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. సెన్సార్లు, రొబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ పరికరాల వినియోగంతో సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే నగర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణాల అవసరాలకు తగ్గట్లు ప్రభుత్వాల పనితీరు సామర్థ్యం పెంపు, పౌర సేవల మెరుగుదల, డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళిక తయారీకి అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఎలా దోహదపడుతుందో ఇరు సంస్థల ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఎం.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ బి.అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# శాంతి స్థాపనలో మోదీ పాత్ర అభినందనీయం

## ఇరాన్ అధ్యక్షుడి ప్రశంస

ఢిల్లీ: ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, సహకారాన్ని పెంపొందించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న విశేష కృషిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రశంసించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిపిన టెలిఫోన్ సంభాషణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఈ చర్చల వివరాలను వెల్లడించింది. ఇటీవల భారత్ విజయవంతంగా నిర్వహించిన బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం పట్ల పెజెష్కియన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికల ద్వారా ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేస్తూ.. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రవాణా, అంతర్జాతీయ వ్యవహారాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయంగా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు కుదిరిన ఒప్పందాలకు ఇరాన్ కట్టుబడి ఉందని పెజెష్కియన్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శాశ్వత శాంతి, భద్రతల స్థాపన కోసం ఇతర పక్షాలు కూడా బాధ్యతాయుతంగా నిబంధనలను అమలు చేయాలని ఆయన కోరారు. దురాక్రమణలను నిరోధించడంలో అంతర్జాతీయ సమాజం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై అనేక అంశాల్లో ఇరు దేశాల అభిప్రాయాలు ఏకీభవించడం వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు, స్వేచ్ఛా నౌకాయాన పరిరక్షణకు దోహదపడే ఒప్పందాలను ప్రధాని మోదీ గతంలోనూ స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# 40 ఏళ్ల నిరీక్షణకు తెర..

# 1986 తర్వాత నాకౌట్‌లో మెక్సికో తొలి గెలుపు

ఢిల్లీ: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశలో మెక్సికో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఈక్వెడార్‌ను 2–0 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. మెక్సికో సిటీలోని ప్రఖ్యాత అజ్టెకా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు అద్భుతమైన ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించింది. 1986 తర్వాత ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లో మెక్సికోకు ఇదే తొలి విజయం కావడం విశేషం. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఉరుములతో కూడిన వర్షం కారణంగా గంట ఆలస్యమైనప్పటికీ, స్టేడియంలోని 80,000 మందికి పైగా అభిమానుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ఆరంభం నుంచే మెక్సికో దూకుడుగా ఆడింది. ఆట 22వ నిమిషంలో రాబర్టో అల్వరాడో అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకున్న జూలియన్ క్వినోన్స్, అద్భుతమైన గోల్‌తో మెక్సికోకు ఆధిక్యాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్‌లో అతనికి ఇది మూడో గోల్. మరో 9 నిమిషాల తర్వాత, 31వ నిమిషంలో స్టార్ ప్లేయర్ రౌల్ జిమెనెజ్ మరో గోల్ చేసి మెక్సికో ఆధిక్యాన్ని 2–0కు పెంచాడు. అంతర్జాతీయ కెరీర్‌లో ఇది అతనికి 47వ గోల్. తొలి అర్ధభాగంలోనే రెండు గోల్స్‌తో పటిష్ట స్థితిలో నిలిచిన మెక్సికో, రెండో అర్ధభాగంలో డిఫెన్స్‌పై దృష్టి సారించింది. ఈక్వెడార్ ఆటగాళ్లు గోల్ చేయడానికి చేసిన ప్రయత్నాలను సమర్థంగా అడ్డుకుంది. మరోవైపు మెక్సికో కెప్టెన్ సీజర్ మోంటెస్ కూడా గోల్ చేసే అవకాశాలను తృటిలో చేజార్చుకున్నాడు. ఆట చివరిలో అదనపు సమయంలో రిఫరీతో వాగ్వాదానికి దిగిన ఈక్వెడార్ డిఫెండర్ పియరో హిన్‌కాపీకి రెడ్ కార్డ్ చూపడంతో ఆ జట్టు 10 మంది ఆటగాళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ విజయంతో 1994 నుంచి వరుసగా ఏడు నాకౌట్ మ్యాచ్‌లలో ఓడిపోయిన పరంపరకు మెక్సికో ముగింపు పలికింది. 1986లో బల్గేరియాపై ఇదే అజ్టెకా స్టేడియంలో నాకౌట్ విజయం సాధించిన తర్వాత, మళ్లీ ఇన్నాళ్లకు మెక్సికో అదే ఘనతను పునరావృతం చేసింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించింది. 1990లో ఇటలీ తర్వాత ఈ ఘనత సాధించిన ఆతిథ్య జట్టుగా నిలిచింది. ఆదివారం అజ్టెకా స్టేడియంలో జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగోతో మెక్సికో తలపడనుంది. ఈ చారిత్రక విజయంతో జట్టులో, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది.

# మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ

హైదరాబాద్: తెలంగాణలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ రెండో రోజూ కొనసాగింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం నిధులను డీబీటీ విధానంలో నేరుగా జమ చేసింది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులకు రూ.1,590.02 కోట్ల పెట్టుబడి సాయం అందనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 54.96 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా బదిలీ చేసినట్లు తెలిపింది. వానాకాలం సాగు ప్రారంభమైన వేళ ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఈ సాయం ఉపయోగపడుతుండటంతో రైతులు సాగు పనులను వేగవంతం చేస్తున్నారు.

## ఒక అమాయకుడి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారు: వైఎస్ జగన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఈ వ్యవహారంలో బాధ్యులైన పోలీసులనే రక్షించే ప్రయత్నాలు సాగుతున్నాయని మండిపడ్డారాయన. గురువారం విజయవాడలోని పేరుపోగు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం.. ఆయన మీడియాతో మాట్లాడారు.క్రాంతి కుమార్‌పై ఏ కేసులు లేవు. కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయినా పోలీసులు అతన్ని ఎందుకు పోలీస్ స్టేషన్‌కు పిలిచారు? ఎందుకు హింసించారు?. సీఐ నాగరాజు తనను వేధిస్తున్నాడంటూ.. అది తట్టుకోలేక పోతున్నానంటూ వీడియో తీసుకుని మరీ క్రాంతి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుటుంబాన్ని పోలీసులే చిన్నాభిన్నం చేశారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.మూడు నెలలుగా పోలీసులు వేధిస్తున్నారని క్రాంతి తన వీడియోలో చెప్పాడు. ఆ మరణ వాంగ్మూలం ఆధారంగా కేసు పెట్టాలని.. కానీ ఎందుకు అలా చేయలేదని పోలీసులను ప్రశ్నించారు. కనీసం క్రాంతి కుటుంబం ఫిర్యాదు చేస్తే కేసు పెట్టలేదు. క్రాంతి కుటుంబానికి న్యాయపరంగా సహాయం చేస్తాం. ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాం అని వైఎస్ జగన్ ప్రకటించారు.విజయవాడ నడిబొడ్డులోనే రెండు దారుణ ఘటనలు జరిగాయి. నెల వ్యవధిలో ఓ లాకప్‌డెత్(గాదె సాయికృష్ణ కేసు), పోలీసుల వేధింపులు తట్టుకోలేక మరొకరు మరణించారు(క్రాంతి కేసును ఉద్దేశించి..). సాయికృష్ణ కేసులో అతని తల్లి అర్జీని కూడా పోలీసులు పట్టించుకోని పరిస్థితి. ఏకంగా సీసీటీవీ ఫుటేజీనే మాయం చేశారు. సీసీ టీవీ ఫుటేజీ మాయమైపోతే బ్యాకప్ ఉండదా?. పద్ధతి ప్రకారమే స్టేషన్‌లో అరాచకాలు చేస్తున్నారు. సీఐని సీపీ, సీపీని డీజీపీ, డీజీపీని సీఎం రక్షిస్తున్నారని అని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'.. బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు. మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అంటూ వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# తమిళ రాజకీయాల్లో కీలక మలుపు.. డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) వంటి పార్టీలతో విజయ్ కీలక భేటీ నిర్వహించారు. ఎన్నికల అనంతరం తమకు మద్దతు ప్రకటించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారికంగా చెబుతున్నప్పటికీ, దీని వెనుక లోతైన రాజకీయ ప్రయోజనాలు ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన 'లౌకిక కూటమి'ని నిర్మించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 ఏప్రిల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్‌కు స్వల్ప దూరంలో నిలిచింది. ఇతర పక్షాల అండతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విజయ్, ప్రస్తుతం తన అధికారాన్ని సుస్థిరం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు అన్నాడీఎంకే నుంచి వలసల పరంపర కొనసాగుతోంది. తాజాగా కరూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎం.ఆర్. విజయభాస్కర్ తన పదవికి రాజీనామా చేసి టీవీకేకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి అన్నాడీఎంకేను వీడిన ఆరో ఎమ్మెల్యే ఈయనే కావడం విశేషం. తాజా పరిణామంతో అసెంబ్లీలో ఆ పార్టీ బలం మరింత క్షీణించింది. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీవీకే ప్రభుత్వం అస్థిరతతో కొట్టుమిట్టాడుతోందని, ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి అధికారాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అతి త్వరలోనే ముందస్తు ఎన్నికలు వస్తాయని జోస్యం చెప్పారు. అయితే, వ్యూహాత్మక పొత్తులు, ఉపఎన్నికల్లో విజయాల ద్వారా పూర్తిస్థాయి మెజారిటీని సాధించి, తమిళనాడు రాజకీయాలపై తనదైన ముద్ర వేయాలని విజయ్ పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

# వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'.. చూసుకుందాం: జగన్

అమరావతి: ఏపీ రాజధాని అమరావతిని వైసీపీ అధినేత జగన్ మరోసారి తిరస్కరిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము మావిగన్ కే కట్టుబడి ఉన్నామని... వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి అని ఆయన అన్నారు. మావిగన్ ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని చెప్పారు. ఈ రెండు రాజధానుల్లో ప్రజల మద్దతు దేనికి ఎక్కువగా ఉందో వచ్చే ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'జగన్ అమరావతికి వ్యతిరేకం' అంటూ కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని చెప్పారు. అమరావతి పేరుతో చంద్రబాబు సాగిస్తున్న స్కామ్‌లను, అవినీతిని మాత్రమే తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అవినీతి లేని రాజధాని కావాలనేదే తన ఆకాంక్ష అని, అందుకే ఈ మావిగన్ ప్రతిపాదనను తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ సరికొత్త ప్రతిపాదనకు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకే ఓటు వేస్తారని, వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టం చేశారు.

# పవన్ సారథ్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తాం: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు.గురువారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కవారిపల్లి గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఉపాధి హామీ పథకం (నరేగా) కూడా రాయలసీమ నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు మళ్లీ వీబీ జీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే దేశవ్యాప్తంగా ప్రారంభం కావడం మనందరికీ గర్వకారణం. కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్రం రూ.4,000 కోట్లు కలిపి మొత్తం రూ.11,000 కోట్లకు పైగా నిధులతో గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తాం. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏ పనైనా చేపట్టవచ్చు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లను కూడా నిర్మించుకోవచ్చు. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేస్తాం" అని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసమైందని, జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారని చంద్రబాబు ఆరోపించారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి, కేవలం రెండేళ్లలోనే మాట నిలబెట్టుకున్నాం. ఇప్పుడు రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నాం. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికలకు ముందు ఒకటి, తర్వాత మరొకటి. ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థమైందా? అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమ దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం. త్వరలో రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే సత్యవేడులో హీరో మోటార్స్ ఉండగా, త్వరలో తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ రాబోతోంది. పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టడంతో పాటు రైల్వే జోన్ సాధించాం" అని తెలిపారు.కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే తోతాపురి మామిడి రైతుల సమస్యలు, రహదారులు, పీఎంఏవై గృహాల కోసం నిధులు కేటాయించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 'మంత్రులు గన్‌పార్క్‌కు కాదు.. జూపార్క్‌కి వెళ్లాలి'

ఊరుకోవటానికి కాదు ఇక్కడ ఉన్నది కేసీఆర్ దళం.. తెలంగాణ అప్పుల గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాగ్ ఏం చెప్పింది?. పార్లమెంట్‌లో చెప్పారు కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు 2 లక్షల 80 వేల కోట్లు.. రేవంత్ రెడ్డి 8 లక్షల కోట్ల అంటాడు.. భట్టి విక్రమార్క 7 లక్షల కోట్ల అప్పంటాడు. రేవంత్ రెడ్డికి అప్పులు చేయటం.. భూములను అమ్మటం, అనుముల బ్రదర్స్‌కి దోచి పెట్టడం ఇదే తెలుసు." అంటూ కేటీఆర్ ఆరోపించారు.రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. సవాళ్లు విసిరే ముందు వాటిని నిలబెట్టుకునే ధైర్యం ఉండాలని అన్నారు.గన్‌పార్క్‌కు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. ప్రభుత్వానికి ఏ అంశంపైనా బహిరంగ చర్చ చేపట్టే ధైర్యం లేదని ఆరోపించారు. హరీశ్‌రావు సహా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందే అన్ని వాస్తవాలు చెప్పాలని భావించినా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు.రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన సవాల్ కేటీఆర్, హరీశ్‌రావులకు కాదని తెలిపారు. నేరుగా కేసీఆర్‌కేనని స్పష్టం చేశారు. తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు.

# టీఆర్ఎస్...టైటిల్ వార్... కవిత పార్టీకి షాక్...

## కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

# ఈసీకి 700 ఫిర్యాదులు

హైదరాబాద్: కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో 'తెలంగాణ రాష్ట్ర సమితి'గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో 'టీఆర్ఎస్' కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# చర్చలకు పిలిచి తోక ముడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పు చేసిందని ఒకరోజు , మరో రోజు రూ.7 లక్షల కోట్లని మాటమార్చి చర్చలకు రాకుండా మంత్రి జూపల్లి తోక ముడిచారని విమర్శించారు. గతంలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో తాను పాల్గొని బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల గురించి డిటేల్డ్‌గా మాట్లాడి ప్రభుత్వం నోరును మూయించానని వెల్లడించారు. నాటి సమావేశంలో తాను చేసిన సవాలుకు సమాధానం ఇవ్వకుండా అసెంబ్లీని వాయిదా వేశారని గుర్తు చేశారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ చేసిన అప్పుల విషయంలో గాని, కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న అవినీతి, అక్రమాలపై అసెంబ్లీ సమావేశంలో గాని, ఇంకెక్కడైనా సరే చర్చ పెడితే సమాదానం ఇవ్వడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి కోసం చర్చల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్ని ఏర్పాటు చేయగా తెలంగాణ అమరవీరుల వద్దకు రమ్మని మంత్రి జూపల్లి కోరితే అక్కడికి వెళ్లేందుకు సిద్ధమైన కేటీఆర్‌ను పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల టెండర్ల విషయంలో అవినీతి, అక్రమాలు జరిగాయని వీటిపై కూడా చర్చల నుంచి ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు.

# వీబీజీ రామ్‌జీతో గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ









## 125 రోజులకు పెరిగిన ఉపాధి పనిదినాలు తెలంగాణ కంటే ఏపీలోనే మెరుగైన వేతనాలు వెల్దుర్తిలో పథకాన్ని ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

కర్నూలు ప్రతినిధి, జూలై 02, (సీమకిరణం న్యూస్):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ -- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్' (వీబీజీ రామ్‌జీ) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించడమే కాకుండా, గ్రామాల సమగ్ర అభివృద్ధికి సరికొత్త దిశ ఏర్పడుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లాస్థాయిలో ఈ పథకాన్ని ప్రారంభించి, భూమిపూజ చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో



ఎంపీతో పాటు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి పథకంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్నట్లు వివరించారు. శ్రామికులకు అండగా ఉండేందుకు ఉపాధి పనిదినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కల్పిస్తున్న రోజువారీ వేతనాలు తెలంగాణ కంటే మెరుగ్గా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు లాంటి వెనుకబడిన జిల్లాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఎంజీ యస్ ఆర్ ఇ జిఎస్ జాబ్ కార్డులే ఈ వీబీజీ రామ్‌జీ పథకానికి కూడా చెల్లుతాయని, లబ్ధిదారులు కొత్త కార్డుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 3.15 లక్షల జాబ్ కార్డులు ఉండగా, అందులో 2.59 లక్షల కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయని తెలిపారు. ఈ పథకం కింద కూలీలు గరిష్ఠంగా రోజుకు రూ. 320 వరకు వేతనం పొందవచ్చని, పని పూర్తి చేసిన 15 రోజుల్లోగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయబడతాయని చెప్పారు. ఒకవేళ వేతనాల చెల్లింపులో ఆలస్యమైతే 0.5 శాతం వడ్డీతో కలిపి చెల్లించే నిబంధన ఉందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో చేపట్టిన 'జలధార--జలహారతి' కార్యక్రమం ద్వారా 0.43 టీఎంసీల అదనపు నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని, ముఖ్యంగా కోసిగి ప్రాంతంలో భూగర్భ జలమట్టం సుమారు 8 మీటర్ల మేర పెరిగిందని కలెక్టర్ వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని వాడుకుంటూ 'ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్' (పిఎండి ఎస్) విధానాన్ని అవలంబించాలని ఆమె సూచించారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ.. వీబీజీ రామ్‌జీ పథకం గ్రామీణ శ్రామికుల వలసలను అరికట్టడానికి ఎంతో దోహద పడుతుందని, జలధార-జలహారతి పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ నరసింహారెడ్డి, ఆర్డీఓలు ఓబులేసు, సందీప్ కుమార్, జిల్లా పరిషత్ ఇన్‌చార్జ్ సీఈఓ వెంకట సుబ్బారెడ్డి, డ్వామా ఏపీడీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉడుములపాడు గ్రామంలో 'వికసిత్ భారత్ గ్రామ అభియాన్' జీ--రామ్--జీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల






డోన్ టౌన్ , జూలై 02,(సీమ కిరణం న్యూస్): డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ గ్రామ అభియాన్ (జీ--రామ్--జీ)' కార్యక్రమాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే దేశ ప్రగతికి అసలైన బలమని పేర్కొంటూ గ్రామాల్లో సంక్షేమం, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ భారతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ను అమలు చేస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాల పెంపు, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి



ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరవేయడమే వికసిత్ భారత్ గ్రామ అభియాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు.డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో పయనించేలా తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు సంబంధించి డిజిటైజేషన్, పెండింగ్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు,(సీమ కిరణం న్యూస్):జూలై 07: జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు సంబంధించి డిజిటైజేషన్, పెండింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్దేశిత టార్గెట్ల ను సకాలంలో పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గురువారం ఉదయం జిల్లాలో సర్ ప్రక్రియ ప్రగతిపై ఈ ఆర్వోలు, ఏఈఆర్ఓలతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'బుక్ ఏ కాల్' పెండింగ్ లేకుండా చేయాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 'బుక్ ఏ కాల్' ఫిర్యాదులపై సత్వరమే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి బి.ఎల్.ఓ కి కంట్రోల్ రూమ్ ద్వారా ఫోన్ చేసి, నిన్నటి వరకు వచ్చిన అన్ని కాల్స్ యొక్క పెండెన్సీని ఈరోజు రాత్రికి ఖచ్చితంగా 'జీరో' చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మ్యాపింగ్‌లో పెండింగ్ ఉన్న ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డిజిటైజేషన్ ప్రక్రియలో వెనుకబడిన ఆదోని, కర్నూలు, పాణ్యం ఏఇఆర్ఓలను వివరణ సమర్పించా ల్సిందిగా ఆదేశిం చారు. నిర్దేశించిన 9% నుండి 10% టార్గెట్‌ను తక్షణమే రీచ్ అవ్వాలని, మ్యాపింగ్ శాతాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 10% కన్నా తక్కువ ప్రగతి ఉన్న 71 పోలింగ్ స్టేషన్ల పనితీరును ఈరోజు సాయంత్రానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే 10 నుండి 20% లోపు ప్రగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను రేపు సాయంత్రానికి పూర్తిగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి తమ పరిధిలోని ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు మరియు బిఎల్ఓలతో ప్రతిరోజూ ఉదయాన్నే టెలికాన్ఫరెన్స్ **(TC)** నిర్వహించి, క్షేత్రస్థాయి లో వారి పనితీరును పర్యవేక్షిం చాలని ఆదేశించారు.హౌస్ టు హౌస్ విజిట్ తప్పనిసరి: బిఎల్ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా ఇళ్లకు వెళ్లి ఫారాలు సేకరించాలని, దీనివల్ల డిజిటలైజేషన్‌తో పాటు మ్యాపింగ్ ప్రక్రియలో కూడా వేగంగా ప్రగతి సాధించవచ్చని కలెక్టర్ సూచించారు.రాబోయే ఎలక్షన్ కమిషన్ ఆఫ్



ఇండియా (ఈ సి ఐ) వీడియో కాన్ఫరెన్స్ నాటికి కర్నూలు జిల్లాను మొదటి 4-5 జిల్లాల స్థానంలో నిలబెట్టేలా, అధికారులు రాత్రి పగలు శ్రమించి లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మండల వారీగా పురోగతిపై సమీక్షించారు.టెలి కాన్ఫరెన్స్ లో ఈ ఆర్వోలు, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

# డోన్ లో ఐటిఐ సమీపంలో ఆర్టీసీ బస్సుకు ప్రమాదం




డోన్, టౌన్, జూలై 02,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని ఐటీఐ సమీపంలో గురువారం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. రోడ్డు దాటుతున్న ఓ యువతి ఒక్కసారిగా బస్సుకు అడ్డంగా రావడంతో, ఆమెను తప్పించే ప్రయత్నం లో బస్సు అదుపు తప్పి ప్రమా దానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం.అయితే ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గానీ, రోడ్డు దాటుతున్న యువతికి గానీ ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. ప్రమాదంతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో స్వల్ప ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డోన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు



డోన్ టౌన్, జూలై 02,(సీమ కిరణం న్యూస్): డోన్ మెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా కోర్టులో విచారణకు వచ్చిన డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రెస్పాం డెన్స్ అయిన కె. మల్లేష్, (36), ఎస్/ఆఫ్ కె. ఎల్లయ్య కొండపేట డోన్ టౌన్ అనునతనికి మూడు రోజులు జైలు శిక్ష మరియు మూడు వేలు జరిమానా.బి. మహేష్ (20) ఎస్/ఆఫ్ బి. శ్రీనివాసులు డోన్ టౌన్ అనునతనికి మూడు రోజులు జైల్ శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు డ్రైవరు ప్రాణాలతో పాటు అమాయక ప్రజలు ప్రాణాలను కూడా ప్రమాదంలోనికి నేడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణ మే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరపరుస్తారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము.

# ఏఎస్ పేటలో విబిజి రాంజీ పనులు ప్రారంభం....




నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట జూలై 2 (సీమ కిరణం న్యూస్) : ఏఎస్ పేట మండల కేంద్రంలో ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) స్థానంలో బివికసిత్ భారత్ -- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) "విబిజి రాంజీ" చట్టాన్ని జులై 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చింది.ఈ సందర్భంగా ఏఎస్ పేట మండల కేంద్రంలో ఎంపిడిఓ పి.ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో కేజీబీవీ లో పనులు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "గ్రామీణ ప్రజల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు కేంద్రం ఈ నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని. విబిజి రాంజీ పథకం కింద ప్రతి అర్హతగల గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 125 రోజుల పని హామీ లభిస్తుంది. దేశవ్యాప్తంగా కనీస వేతనం రోజుకు 300గా నిర్ణయించారని. ఆంధ్రప్రదేశ్‌లో నూతన వేతనం రోజుకు 312గా ఉందని.జాతీయ సగటు వేతనం గతంలో 298.8 ఉండగా, ప్రస్తుతం 327.4కు పెరిగిందని, ప్రమాద బీమా సదుపాయాన్ని కూడా 2 లక్షలకు పెంచినట్లు ఆమే వివరించారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో స్థిరమైన అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆమే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జిలాని భాషా పాల్గొన్నారు. విబిజి రాంజీ ఏపీఓ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.....

# ఎమ్మెల్యే ను కలిసిన నూతన ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్ రెడ్డి



డోన్ టౌన్, జూలై 02,(సీమ కిరణం న్యూస్): డోన్ నియోజకవర్గ నూతన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం. వేణుగోపాల్ రెడ్డి గురువారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నూతన సీఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తూ అక్రమ మద్యం, నిషేధిత కార్యకలాపాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 3 ప్రదేశాల్లో ఎలక్ట్రిక్ ఆటోల పార్కింగ్










కర్నూలు (సీమ కిరణం న్యూస్):జులై 2 : త్వరలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి నగరపాలక సంస్థకు రానున్న ఎలక్ట్రిక్ ఆటోల పార్కింగ్ కోసం జొహరాపురం రోడ్డు, వెంకటరమణ కాలనీలోని విశాల్ మార్ట్ వెనుక, శ్రీనివాస నగర్‌లో త్రిగుణ హోటల్ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం ఆయన ఆయా ప్రదేశాలను పరిశీలించి, అక్కడ చార్జింగ్ పాయింట్లు, ప్రహరీ గోడ, గేటు తదితర మౌలిక సదుపాయాల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గాయత్రి ఎస్టేట్, బిర్లా కాంపౌండ్, బుధవారపేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా పరిశీలించారు.

# 2024లో మల్టీబ్యాగర్లుగా మారిన 7 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 50 లోపే



సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు ఏకంగా 354 శాతం రిటర్నులు అందించింది. ప్రస్తుతం షేరు ధర రూ. 35 గా ఉంది. గత 6 నెలల్లోనే 628 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,810 కోట్లుగా ఉంది.?సన్ షైన్ క్యాపిటల్ - స్టాక్ జనవరి నుంచి ఇప్పటివరకు 227 శాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ ధర రూ. 4 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 400 కోట్లుగా ఉంది.హిందుస్తాన్ మోటార్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 140 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు దర రూ. 38 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 804 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 48.60 గా ఉంది.విపుల్ ఎఅజూబశ్రీఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు 137 శాతం లాభాలు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 41 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 491 కోట్లుగా ఉంది.పాలిటెక్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 112 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 12 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 315 కోట్లుగా ఉంది.?పీవీపీ వెంచర్స్ -ఈ స్టాక్ 2024 లో 102 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 29 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 740 కోట్లుగా ఉంది.విన్ ట్రాన్ ఇన్ఫర్మాటిక్స్ - ఈ స్టాక్ ఈ ఏడాది 101 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 30 ధర వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 235 కోట్లుగా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్స్ రికమండేషన్ కాదు. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు.

# రానున్న రోజుల్లో 36 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 5 మిడ్ క్యాప్ స్టాక్స్



విభిన్న రంగాలకు చెందిన ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 36 శాతానికిపైగా రిటర్నులు అందించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలు కింది కథనంలో..ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 37 శాతం వరకు వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటి పనితీరు గత నెలతో పోల్చితే మెరుగుపడినట్లు తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన ఈ స్టాక్స్ కు సంబందించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిగేట్ వే డిస్ట్రిపార్క్స్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 36.5 శాతం వరకు పెరగవచ్చని 13 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.9 శాతం రిటర్నులు అందించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5,199 కోట్లుగా ఉంది. ఇది లాజిస్టిక్ కంపెనీ. ముంబై కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం షేరు ధర రూ. 108 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 121 గా ఉంది.యూటీఐ ఏఎంసీఈ స్టాక్ రాబోయే రోజుల్లో 27.2 శాతం వరకు వృద్ధి చెందే అవకాశం ఉందని 12 మంది అనలిస్టులు అంచనా వేస్తున్నారు. దీనికి హెూల్డ్ రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 37.4 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 11,408 కోట్లుగా ఉంది. ఇది మ్యూచువల్ ఫండ్ కంపెనీ. ప్రస్తుతం షేరు ధర రూ. 921 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 651 గా ఉంది.గ్రీన్ లామ్ ఇండస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 24.8 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 10 మంది అనలిస్టులు భావిస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.4 శాతం లాభాలు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 6,843 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ అలంకరణ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రస్తుతం షేరు ధర రూ. 584 వద్ద ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 637 గా ఉంది.కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 22.5 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ముగ్గురు అనలిస్టులు అంచనా వేస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 161.9 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 15,989 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ ఇంజిన్లు, జెన్ సెట్లు, పంపు సెట్లు, ఇతర విడి భాగాల తయారీలో నిగమ్నమై ఉంది. ప్రస్తుతం షేరు ధర రూ. 1,354 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,365 గా ఉంది.సంబంధిత వార్తలు గతేడాది అక్షయ తృతీయ నుంచి ఈ అక్షయ తృతీయ వరకు మల్టీబ్యాగర్ రిటర్నులు ఇచ్చిన గోల్డ్ స్టాక్స్..అదిరిపోయే లాభాలు ఇచ్చిన టాటా స్టీల్ మద్దతు గల పెన్నీ స్టాక్.. 2024లోనే 148 శాతం రిటర్నులు.. ఒక్క వారంలోనే 15 నుంచి 80 శాతం వరకు పెరిగిన 8 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 5 లోపే..ఆర్కియన్ కెమికల్ ఇండిస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 15.9 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఇద్దరు అనలిస్టులు భావిస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 15.6 శాతం రిటర్నులు ఇచ్చింది కంపెనీ మార్కెట్ విలువ రూ. 7,822 కోట్లుగా ఉంది. షేరు ధర ప్రస్తుతం రూ. 837 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 837 గా ఉంది.గమనిక: ఇది కేవలం విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. ఎకనామిక్ టైమ్స్ స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని సూచించదు. స్టాక్స్ లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు ఏమౌతుందో తెలుసా..? ఆధార్ క్లోజ్ చేయవచ్చా.




బ్యాంకుకు వెళ్లాలన్నా, రైలు టిక్కెట్లు కొనాలన్నా మనం ముందుగా చూసేది ఆధార్ కార్డు ఉందా లేదా అన్నదే. ఆధార్ కార్డ్ మన గుర్తింపుతో పాటు ముఖ్యమైన పత్రం.ఇది లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వేతర పనులు జరగడం లేదు. అయితే ఒక వ్యక్తి చనిపోతే అతని ఆధార్ కార్డును ఎవరూ దుర్వినియోగం చేయకుండా ఎలా చేయాలి. ఆధార్ కార్డును సరెండర్ చేయవచ్చా లేదా మూసివేయవచ్చా? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆధార్ కార్డ్‌పై వ్రాసిన 12 అంకెల ప్రత్యేక సంఖ్య, పేరు, చిరునామా, వేలిముద్ర వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆధార్ కార్డు గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. తద్వారా ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఆధార్ కార్డుకు ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మరణించిన వ్యక్తి ఆధార్ కార్డును సరెండర్ చేయాలా లేదా మూసివేయాలా? టాప్ వేరియంట్.. కొనేముందు ఇవి తెలుసుకోండి!ఆధార్ కార్డును జారీ చేస్తుంది. మీరు మైనర్లు, నవజాత శిశువుల కోసం కూడా ఆధార్ కార్డును తీసుకోవచ్చు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని ఆధార్ కార్డును సరెండర్ చేయడం లేదా మూసివేయడం గురించి ఇంకా ఎటువంటి నియమాలు రూపొందించబడలేదు. అంటే మీరు మీ ఆధార్ కార్డును సరెండర్ చేయలేరు లేదా రద్దు చేయలేరు.అయితే ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచడానికి ఆధార్ లాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.ఆధార్ కార్డును లాక్ చేసిన తర్వాత దానిని ఉపయోగించలేరు. ఆధార్ కార్డును ఉపయోగించాలంటే ముందుగా దాన్ని అన్‌లాక్ చేయాలి. మీ కుటుంబంలో ఎవరైనా చనిపోతే మీరు అతని ఆధార్ కార్డును లాక్ చేయవచ్చు లేదా ఆధార్ కార్డ్‌ను ఎవరూ దుర్వినియోగం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# ఎంసీఎక్స్‌లో తగ్గిన బంగారం ధర.. ఇక గోల్డ్ రేట్లు దిగొస్తాయా? నిపుణుల మాటేంటి?



బంగారం ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇవాళ ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు అర శాతం మేర దిగివచ్చాయి. మరి దేశీయంగా గోల్డ్ రేట్లు ఇక దిగివస్తాయా? వరుసగా తగ్గుదల నమోదవుతుందా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఓసారి తెలుసుకుందాం. మంగళవారం మే 21వ తేదీన దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. స్పాట్ మార్కెట్ల నుంచి తగ్గిన డిమాండ్, బలహీనమైన ప్రపంచ మార్కెట్ల సంకేతాలు ఇందుకు కారణంగా తెలుస్తోంది. మరోవైపు.. అమెరికా డాలర్ విలువ పెరగడంతో బులియన్ అనేది సేఫ్ హెవవెన్ అంచనాలను తగ్గించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ హై నుంచి దిగివచ్చాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు ఇక తగ్గుముఖం పడతాయా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు?మరోవైపు.. బుధవారం విడుదల కానున్న ఫెడరల్ రిజర్వ్ చివరి పాలసీ మీటింగ్ నిర్ణయాల కోసం పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలి కాలంలో బంగారం ధరలను పెంచే ప్రధాన కారణాలలో ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు ఒకటిగా చెప్పవచ్చు. దాంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, స్థూల ఆర్థిక అనిశ్చితులు సైతం బంగారం ధర ఈ ఏడాది రికార్డు స్థాయిలను తాకేందుకు దోహదపడ్డాయి. దేశీయ మార్కెట్లో జూన్ 5 డెలివరీలకు సంబంధించిన ఎంసీఎక్స్ గోల్డ్ ధర ఉదయం 11 గంటలకు 0.64 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.73,892గా నమోదైంది.మరి ఎంసీఎక్స్ మార్కెట్లో ధరలు తగ్గిన క్రమంలో బంగారం కొనుగోలుదారుల వ్యూహాలు ఏమిటి? నిపుణులు ఏం చెబుతున్నారు? అంటే రానున్న రోజుల్లోనూ బంగారం ధరల్లో అస్థిరత కొనసాగవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంటే మరి కొన్ని రోజుల పాటు హెచ్చుతగ్గులు కొనసాగుతాయని అర్థమవుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు సోమవారం రోజున ఔన్సుకు 2454 డాలర్ల ఆల్ టైమ్ హై నుంచి దిగివచ్చినట్లు కోటక్ సెక్యూరిటీస్ సీనియర్ మేనేజర్ కన్యాంత్ ఛైన్వాలా తెలిపారు. ఫెడ్ అధికారుల వ్యాఖ్యలు బంగారం ధరల తగ్గింపునకు కారణమైనట్లు చెప్పారు.

# జాగ్రత్త నాన్ స్టిక్ వంటసామాన్లు వాడితే డేంజర్..




ప్రస్తుతం చాలామంది ఇంట్లో ఉన్న కిచెన్లు అద్దంలా మెరుస్తున్నాయి. ఎందుకంటే కిచెన్ లో ఎక్కువగా నాన్ స్టిక్ పాత్రలే వాడుతున్నారు. ఇవి వాడటం వల్ల బౌల్స్ క్లీన్ చేయడం ఈసీ, ఫుడ్ ఆయిల్ కూడా ఆదా అవుతుంది.కానీ.. వీటి వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తేల్చి చెప్తోంది. హై టెపరేచర్ లో నాన్ స్టిక్ పై వంట చేసినప్పుడు అందులో నుంచి టాక్సిన్స్ విడుదల అవుతాయని %×జవీ=% హెచ్చరిస్తుంది.నాన్ స్టిక్ పాత్రలతో ఈ రోగాలు వస్తాయినాన్ స్టిక్ ప్యాన్ పై ఉన్న టెఫ్లాన్ కోట్టింగ్ అరిపోయినట్లైతే వాటిని వాడకూదని తాజాగా %×జవీ=% మార్గదర్శకాలు విడుదల చేసింది. నాన్?స్టిక్ పాత్రలను ఉపయోగించడం వల్ల క్యాన్సర్, సంతానోత్పత్తి, శరీర నొప్పులు, హార్మోన్లలో అసమతుల్యత, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది.మనం యూజ్ చేసే నాన్?స్టిక్ పాత్రలను పాలీ టెట్రాఫ్లోరో ఎథిలిన్(%్రుఖీజు%) అనే పదార్థంతో తయారుచేస్తారు. ఈ పదార్థాన్నే టెఫ్లాన్ అని కూడా పిలుస్తారు. కార్బన్, ఫ్లోరిన్ పరమాణువులతో టెఫ్లాన్ అనే సింథటిక్ రసాయన పదార్థం తయారవుతుంది. దీన్ని అడుగు భాగాన పోతగా పోసి నాన్?స్టిక్ పాత్రలను తయారు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. ఆ విధంగా తయారుచేసిన నాన్?స్టిక్ పూతపై ఏ చిన్న గీత పడినా టెఫ్లాన్ కోటింగ్ నుంచి విష వాయువులు, డేంజర్స్ కెమికల్స్ కుక్ చేసుకునే పదార్థాల్లో కలుస్తాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ పరిశోదనలో తేలింది. ఒక్క గీత నుంచి 9,100 మైక్రోప్లాస్టిక్ రేణువులు రిలీజ్ అవుతాయని ఐసీఎంఆర్ పేర్కొంది.ప్రమాదాన్ని తగ్గించాడనికి జాగ్రత్తలు:- ఖాళీ ప్యాన్ ను ఎక్కువ సేపు వేడి చేయొద్దు. ఇలా చేస్తే టెఫ్లాన్ పూత త్వరగా కరిగిపోతుంది.- వీలైనంత తక్కువ మంటపై వంటచేసుకోవాలి. 170 డిగ్రీస్ సెల్సియస్ కంటే ఎక్కువ టెంపరేచర్ లో వేడి చేస్తే నాన్ స్టిక్ డేంజరెస్ వాయువులను విడుదల చేస్తుంది.- ఎటువంటి రసాయన పూతలు లేని గ్రానైట్ పాత్రలు, మట్టిపాత్రలు, ఫుడ్ గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్, లేని సిరామిక్ పాత్రలు వంట చేసుకోవడానికి బెస్ట్ అని ఐసీఎంఆర్ చెప్తోంది.- నాన్ స్టిక్ కోటింగ్ ను డ్యామేజ్ ( గీతలు) అయ్యేందుకు కారణమైయ్యే మెటల్ స్పూన్స్, స్టీల్ గంటెలు వాడకుండా సిలికాన్, చెక్క గరిటెలను ఉపయెగించండి.- నాన్ స్టిక్ కోటింగ్ అరిగిపోయిన ప్యాన్స్, బౌల్స్ కు బదులు కొత్త పాత్రలు వాడాలి.

# ప్రపంచాన్నే వణికిస్తున్న ఒకే ఒక చిన్న కీటకం.. డైనోసార్లకంటే భయంకరంగా



కొన్ని విషయాలు వినడానికి సింపుల్‌గా అనిపిస్తుంటాయి కానీ.. అవి మాత్రమే తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని సమస్యలు ఇతరులు చెప్తుంటే విని ఓష్..అంతేనా.. అనుకుంటాం కానీ.. వాటి బాధ ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నవారికే బాగా అర్థం అవుతుంది. ప్రజెంట్ బొద్దింకల విషయంలోనూ అదే జరుగుతోంది. చూడటానికి చిన్నగానే ఉండే ఈ కీటకాలు ఇండ్లల్లో, ఆఫీసుల్లో తిరగాడుతూ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. వాటిని పారదోలడానికి ఎంత ప్రయత్నించినా చాలామంది విఫలం అవుతున్నారు. ఎందుకిలా?శరీర నిర్మాణంలోనే ప్రత్యేకతలుప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కీటకాల్లో బొద్దింకలు ఒకటి. పరిమాణంలో చిన్నవే అయినా ఇవి అన్ని రకాల పర్యావరణ, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ మనగలుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు, సబ్బులు, వాల్ పేపర్, పెయింట్, టపాసుల జిగురు, గుడ్డ ముక్కలు, బుక్ బైడింగ్‌లు, కేబుల్ వైర్లు.. ఇలా ప్రతిదీ వీటికి ఆహారంగా ఉపయోగపడుతుంది. దీంతోపాటు బొద్దింకలు తమ శరీర నిర్మాణంలోనే ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు కలిగి ఉంటాయని చెప్తున్నారు. అందుకే ఎవరైనా బొద్దింకల పట్టుకున్నప్పటికీ ఆ సందర్భంలో అవి పట్టుకున్న కాళ్ల భాగం నుంచి తమ శరీరాన్ని తెంచేసుకొని పారిపోతాయి. తర్వాత వాటికి కొత్త కాళ్లు కూడా వస్తాయి.డైనోసార్లకంటే కంటే బలమైనవి!శత్రువుల నుంచి, ప్రకృతి వైపరీత్యాల నుంచి తమను తాము రక్షించుకునే ఈ ప్రత్యేక లక్షణాలు బొద్దింకలలో సహజంగానే ఉంటున్నాయి. కాబట్టి అవి డైనోసార్లకంటే బలవంతమైనవని, భూమిపై అణుయుద్ధం జరిగినప్పటికీ అవి మనుగడసాగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటువంటి శారీరక లక్షణాల మూలంగానే పురాతన కాలంలో గ్రహశకలాలు భూమిని ఢీకొన్నప్పుడు, డైనోసార్లు నశించాయి కానీ బొద్దింకలు మాత్రం మనుగడ సాగించాయని చెప్తున్నారు.పరిస్థితులకు అనుగుణంగా..ఎటువంటి వెదర్‌లో అయినా తట్టుకోగలిగేలా బొద్దింకలు తమ శరీరాలను కుదించుకుంటాయి. పైగా వాటి శరీరాలు చదునుగా ఉంటాయి. దీని కారణంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఈజీగా తప్పించుకోగలుగుతాయి. ఎండ, వాన, వివిధ పరిస్థితుల్లో తాకిడి, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు సంభవించినప్పుడు చాలా జంతువులు ఇబ్బంది పడుతుంటాయి. వాటికి తలదాచుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ బొద్దింకలకు ఆ ప్రాబ్లం అస్సలు ఉండదు. అవి ఏ పరిస్థితుల్లోనైనా చిన్న ఆకుచాటునో, నేల పగుళ్లలోనో ఆశ్రయం పొందుతాయి.ప్రమాదాన్ని పసిగట్టగానే..ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని పసిగట్టగానే అవి తమ శరీరాన్ని కుంచింపజేసుకుని గుండ్రంగా ముడుచుకుంటాయి. అందుకే ప్రస్తుతం విపరీతమైన చలి ప్రాంతమైన అంటార్కిటికాలో మినహా ప్రపంచ వ్యాప్తంగా బొద్దింకలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. అంటార్కిటికా వాతావరణంలో కూడా మూడు రోజులు బతికేస్తాయట. శాస్త్రవేత్తల ప్రకారం.. బొద్దింకలు 35 మిలియన్ సంవత్సరాల నుంచి ఈ భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. వీటిని శాశ్వతంగా ఎలా నివారించాలో ఇప్పటికీ పరిష్కారంలేని సమస్యగానే మిగిలిపోయింది.

# 6 నెలల్లోపే జీవిత కాల గరిష్టానికి బీఎస్ఈ.. 5 లక్షల కోట్ల డాలర్లకు ఎం-క్యాప్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం సరికొత్త రికార్డు నమోదు చేశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.414.75 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్స్ విక్రయిస్తున్నా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది.2023 నవంబర్ 29 నాటికి బీఎస్ఈ లిస్టె కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4 లక్షల కోట్ల డాలర్ల మార్కును దాటింది. కేవలం ఆరు నెలల్లోపే బీఎస్ఈ ఎం-క్యాప్ లక్ష కోట్ల డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ ఆల్ టైం గరిష్టానికి 250 పాయింట్ల దూరంలో నిలిచింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ ఇండెక్సులు కొత్త గరిష్టాలకు దూసుకెళ్లాయి.దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు, అత్యంత సంపన్నుల (హెచ్ఎన్ఐఎస్) మద్దతుతో స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీసింది. ఈ నెలలో దలాల్ స్ట్రీట్ నుంచి రూ.28 వేల కోట్ల లోపు విలువైన స్టాక్స్‌ను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారుమెటల్, పవర్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. ఎనిమిది సెషన్లలో బీఎస్ఈలో ర్యాలీ కొనసాగింది. ఫలితంగా ఇన్వెస్టర్ల సంపద రూ.21.27 లక్షల కోట్లు పెరిగింది. గత మార్చి 13 నుంచి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.372.17 లక్షల కోట్ల నుంచి రూ.42.46 లక్షల కోట్లు పెరిగింది.మంగళవారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 73,842.96 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైంది. అంతర్గత ట్రేడింగ్‌లో 74,189.19 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి 73,762.37 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 52.63 పాయింట్లు కోల్పోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.05 పాయింట్ల లబ్ధితో 22,529.05 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ 83.31 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.

# జియో యూజర్లకు అంబానీ గుడ్‌న్యూస్ అతి తక్కువ ధరల్లోనే జియో 5జీ స్మార్ట్ ఫోన్




రిలయన్స్ జియో ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనమే. టెలికం రంగంలో దూసుకుపోతున్న జియో.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసకోబోతోంది. జియో నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుంది.5 స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ ర్యామ్‌తో వస్తుంది. అంతేకాకుండా 128జీబీ, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజీతోఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 16-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాను, 6-మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5000%పొూష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంటుంది. మీరు 33 ఫాస్ట్ ఛార్జర్‌ని ఉపయోగించి సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ పూర్తిగా ఛార్జ్ చేయడానికి 30 నిమిషాలు మాత్రమే పడుతుందట. 2 రోజుల వరకు ఛార్జింగ్ వస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే గురించి మాట్లాడినట్లయితే, ఇది 5.5 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. దీనిలో మీరు 4 నాణ్యతతో వీడియోలను సులభంగా చూడవచ్చు.ఇప్పుడు చాలా మంది స్మార్ట్‌ఫోన్ ఎప్పుడు లాంచ్ అవుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అధికారిక లాంచ్ తేదీ ఇంకా ప్రకటించలేదు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ స్మార్ట్‌ఫోన్ జూన్ రెండవ లేదా మూడవ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని, విడుదల తేదీని కూడా పొందవచ్చు.ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కూడా త్వరలో వెల్లడి కానుంది. అయితే ఈ ఫోన్ విడుదల సమయంలో రూ.3000 వరకు ఉండే అవకాశం కనిపిస్తోంది.

# ఆడీ నుంచి క్యూ7 బోల్డ్ ఎడిషన్ ఆవిష్కరణ..!




ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఎ ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.97.84 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆడీ క్యూ7 బోల్డ్ ఎడిషన్ కారు బ్లాక్ స్టైలింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ అండ్ రేర్‌లో బ్లాక్డ్ ఔట్ ఆడి రింగ్స్ తోపాటు గ్లాస్ బ్లాక్ ఫ్రంట్ గ్రిల్లె , బ్లాక్ విండో, ఓఆర్వీఎంస్, రూఫ్ రెయిల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉంటాయి. ఈ కారు నాలుగు ఎక్స్‌టీరియర్ రంగులు గ్లాసియర్ వైట్, మైథోస్ బ్లాక్, నవర్రా బ్లూ, సమురాయ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఈ కారు లిమిటెడ్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.ఇంకా క్యాబిన్‌లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ 19-స్పీకర్ బీ అండ్ ఓ సౌండ్ సిస్టమ్, ఫోర్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పార్క్ అసిస్ట్ ప్లస్, 360 డిగ్రీ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, అంబియెంట్ లైటింగ్ తదితర ఫీచర్లు జత చేశారు. ఈ కారు ఏడు వేర్వేరు డ్రైవ్ మోడ్స్‌లో లభిస్తుంది. 3.0 లీటర్ల టర్బో చార్జ్‌డ్ వీ6 ఇంజిన్ విత్ 48వాట్ల మైల్డ్ హైబ్రీడ్ సిస్టమ్, హైబ్రీడ్ పవర్ ట్రైన్ సెటప్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 335 బీహెచ్పీ విద్యుత్, 500 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, బ్రాండ్ ఐకానిక్ క్వాట్రో ఆల్ వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యూడీ) సిస్టమ్ ద్వారా అన్ని వీల్స్‌కు పవర్ సరఫరా చేస్తుంది.

# నేలకు జారిపడ్డ పసిడి ధర.. ఒక్కరోజే రూ.6,500 తగ్గుదల, కొనుక్కోండి

పసిడి వరుస దూకుడుకు నేడు కళ్లెం పడింది. నిన్న ఇరాన్ అధ్యక్షుడి మృతితో అకస్మాత్తుగా పెరిగిన పసిడి ధరలు నేడు తిరిగి చల్లబడ్డాయి.నేడు ధరల్లో భారీ పతనం కొనసాగటం భారతీయ పసిడి ప్రియులను సంతోషానికి గురిచేసింది. దీంతో అనేక మంది మళ్లీ రేట్లు పెరగకముందరే షాపింగ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు.22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నేడు నిన్నటితో పోల్చితే రూ.6,000 క్షీణతను నమోదు చేసింది. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు ధర.. చెన్నైలో రూ.6,860, ముంబైలో రూ.6,830, దిల్లీలో రూ.6,845, కలకత్తాలో రూ.6,830, బెంగళూరులో రూ.6,830, కేరళలో రూ.6,830, వడోదరలో రూ.6,835, జైపూరులో రూ.6,845, లక్నోలో రూ.6,845, నాశిక్ లో రూ.6,833, అయోధ్యలో రూ.6,845, బళ్లారిలో రూ.6,830, గురుగ్రాములో రూ.6,845, నోయిడాలో రూ.6,845గా కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే రూ.6,500 భారీ క్షీణతను నేడు నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రధాన నగారాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.7,484, ముంబైలో రూ.7,451, దిల్లీలో రూ.7,466, కలకత్తాలో రూ.7,451, బెంగళూరులో రూ.7,451, కేరళలో రూ.7,451, వడోదరలో రూ.7,456, జైపూరులో రూ.7,466, లక్నోలో రూ.7,466, నాశిక్ లో రూ.7,454, అయోధ్యలో రూ.7,466, బళ్లారిలో రూ.7,451, గురుగ్రాములో రూ.7,466, నోయిడాలో రూ.7,466గా ఉన్నాయి.ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6,830గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7,451 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,900 తగ్గి రూ.99,000 వద్ద కొనసాగుతోంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com